DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం 24-02-2026

# సొమ్మొకరిది.... షోకు మరొకరిది

- ఖనిజాభివృద్ధి సంస్థ అద్దె భూముల్లో కాంటాల ఏర్పాటు
- అధికారులంటే లెక్కలేదు, నిభందనలు పాటించేది అసలే లేదు
- రూల్స్.. గీల్స్.. జాన్తే నై
- ఇసుక రీచుల్లో గుత్తేదారుల ఆగడాలు




2




# కథ వెనుక కథపై ప్రజావాణిలో ఫిర్యాదు

- టౌన్ ప్లానింగ్ అధికారి తీరుపై ఫిర్యాదులు వెల్లువ
- భారీ షెడ్డు అక్రమ నిర్మాణ బాగోతం బయట పడేనా



## కలెక్టర్ దృష్టికి తూంకుంట అక్రమ నిర్మాణ వ్యవహారం

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని శామీర్ పేట మండలం తూంకుంట వార్డ్ నంబర్ 300 లో కథ కిచెన్ హోటల్ వెనుకాల కొనసాగుతున్న అక్రమ నిర్మాణాల వ్యవహారం తాజాగా ప్రజావాణి వేదికగా అధికారుల దృష్టికి చేరింది. ప్రభుత్వ భూమి, నాలా ఆక్రమించి నిర్మిస్తున్న భారీ షెడ్డు అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని డిడి9 వార్త ప్రతినిధి సోమవారం ప్రజావాణి లో ఫిర్యాదు చేసారు, ఈ వ్యవహారం జిల్లా స్థాయిలో చర్చకు దారితీసింది,కలెక్టర్ దృష్టికి చేరింది.

స్పెషల్ టాస్క్ ఫోర్స్ విభాగం,హైదరాబాద్

2




రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ కార్యాలయాల్లో

# వసూళ్ల రాజ్యం..?

- అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న చైన్ మేన్ లు
- అక్రమ నిర్మాణాల పేరుతో అసిస్టెంట్లు – చైన్‌మెన్ల ఓపెన్ దందా..?

9

# బిందెడునీళ్ల కోసం.. బండెడు కష్టం..!!



ఫిబ్రవరి 23 డిడి 9 వార్త వెంకటాపురం.

- వేసవికాలం రాకముందే గొంతు ఎండుతున్న ముత్తారం..
- ఓట్లకోసం వస్తారు.. పాట్లు పడుతుంటే పట్టించుకోరు.
- మాకు కూలికి వెళ్తేనే కుండ కాలుతుంది..
- ఎవరికి పట్టని నీళ్ల కష్టాలు..

11

బిందెడు నీళ్ల కోసం బండెడు కష్టం పడుతున్నట్టుగా ఉందని మారుమూల గ్రామంలో ఉన్న గిరిజనులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక పంచాయతీ ముత్తారం గ్రామం ప్రజలు తాగునీటి కోసం కష్టాలు పడుతున్నామని,





# కథ వెనుక కథపై ప్రజావాణిలో ఫిర్యాదు

- **టౌన్ ప్లానింగ్ అధికారి తీరుపై ఫిర్యాదులు వెల్లువ**
- **భారీ షెడ్డు అక్రమ నిర్మాణ బాగోతం బయట పడేనా**

## కలెక్టర్ దృష్టికి తూంకుంట అక్రమ నిర్మాణ వ్యవహారం

కథ కిచెన్ హోటల్ వెనుక ప్రభుత్వ భూమిలో నాలా కబ్జా చేసి అక్రమార్కులు నిర్మిస్తున్న అవినీతి కట్టడం భారీ షెడ్డు నిర్మాణం పై సంబంధిత అధికారులు అక్రమార్కులకు వంత పాడుతున్నారని,వారి అడుగులకు మడుగులు ఒత్తడంతో అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకునే నాదుడే కరువవుతుండడంతో సోమవారం జిల్లా అధికారి దృష్టికి కథ వెనుక కథ చేరింది.గతంలో అక్రమ నిర్మాణం అని కీసర సర్కిల్-1 టౌన్ ప్లానింగ్ అధికారులు అందులో ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ సారధ్యంలో కూల్చివేయడం జరిగింది.అదే షెడ్డు మళ్లీ బహిరంగంగా నిర్మాణాలు జరుపుతున్న...రోజు టౌన్ ప్లానింగ్ అధికారి కళ్ల ముందే నిర్మాణాలు జరిపిన,కూల్చివేయడం కానీ కనీసం ఆపడానికి కూడా ప్రయత్నం చేయకపోవడం పట్ల సదరు అధికారి నిర్మాణ దారుల వద్ద భారీ మొత్తంలో ముడుపులు పుచ్చుకున్నారని ఆరోపణలు తీవ్రంగా వస్తున్నాయి.తొలుత నిర్మాణ దారుల ఆఫర్ టౌన్ ప్లానింగ్ అధికారికి సంతృప్తి కరంగా లేకపోవడంతోనే కూల్చివేతలు జరిగాయనే విమర్శలు ఎక్కువైన నేపథ్యంలో ఒకసారి కూల్చితే అడిగిన మొత్తం రాబట్టుకోవచ్చునని భావించి కూల్చివేశారని స్థానికులు వాపోతున్నారు.ఏది ఏమైనా జరిగింది పక్కన పెడితే ఇప్పుడు కళ్ల ముందు అక్రమ నిర్మాణాలు జరుపుతున్న తరుణం లో మునిసిపల్ అధికారులు కానీ టౌన్ ప్లానింగ్ అధికారులు కానీ అక్రమ నిర్మాణం పై కనీసం స్పందించకపోవడంతో ఉన్నత స్థాయి అధికారులు అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకుని వెంటనే కూల్చివేతకు ఆదేశాలు రీచేయాలని,అక్రమార్కులకు కొమ్ము కాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రాంత ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు. ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగుతు న్నాయని, గతంలో అక్రమంగా గుర్తించి కూల్చివేసిన నిర్మాణం మళ్లీ


• Despite rapid progress of the construction, lack of action from the concerned authorities is raising several doubts.

• Local sources are alleging that certain officials may be extending support to the activity.

• Encroachment of the nala may cause future public inconvenience and also lead to loss of government land and revenue.

Therefore, it is humbly requested that:

1. A comprehensive survey of the concerned land be conducted.
2. Verification be carried out to confirm whether government land and nala encroachment has occurred.
3. Illegal constructions be immediately stopped and legal action be initiated.
4. The role of concerned officials be investigated and necessary action be taken.
5. The inquiry report be made transparent and available to the public.

Thanking you,

Petitioner / Representative

DD9 VAARTHA – Reporter

Name: Thota Sri Anjaneyulu

Mobile: [illegible]

Date: February 23, 2026

23 FEB

ప్రారంభమై శరవేగంగా సాగుతోందని అందులో పేర్కొన్నట్లు సమాచారం. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగం పర్యవేక్షణలో లోపాలున్నాయా అనే అంశంపై విచారణ జరపాలని ఫిర్యాదుదారులను కోరినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఫిర్యాదు జిల్లా కలెక్టర్ దృష్టికి చేరడంతో, సంబంధిత శాఖల నుండి నివేదికలు కోరే అవకాశ మున్నట్లు స్థానిక వర్గాలు పేర్కొంటు న్నాయి. ప్రభుత్వ భూములు, నాలాల పరిరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరుపై కూడా ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నట్లు పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలపై సమయానికి చర్యలు తీసుకోకపోవడం వల్ల నిర్మాణాలు వేగంగా పూర్తవుతున్నాయన్న ఆరోప ణలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ భూమిలో జరుగుతున్న భారీ షెడ్డు నిర్మాణంపై సమగ్ర విచారణ జరిగితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని స్థానికులు భావిస్తున్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదుపై అధికారులు తీసుకునే తదుపరి చర్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి.

## సొమ్మొకరిది.... షోకు మరొకరిది

**భూపాలపల్లి ఫిబ్రవరి 23 ( డిడి 9 వార్త )**

అత్త సొమ్ము అల్లుడు దానం చేసినా, రాజుల సొమ్ము రాళ్ల పాలైనా ... సామెతలు ఎందుకు పుట్టాయో ఏమోకాని ఇసుక రీచుల్లో సాగుతున్న బాగోతాలు నిషితంగా గమనిస్తే మాత్రం అ సామెతలు అక్షర సత్యాలుగా నిలుస్తున్నాయని చెప్పవచ్చు. తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ( టిజి ఎండిసి ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇసుక రీచుల్లో స్టాక్ యార్డు కాంట్రాక్టర్లు దుడ్డు ఉన్నోడిదే రాజ్యం లాగా తమ కర్ర పెత్తనాన్ని చేలాయిస్తున్నారు. ఆయా రీచుల్లోకి ఇసుక కోసం వచ్చే వాహనాల్లో నగదు రహితంగా సరాసరి ఇసుకను నింపుకుని వెళ్లాల్సి ఉంటుంది. ఆశాఖ సిబ్బంది,



అధికారులు మిగతా కార్మికులు తప్ప వేరెవ్వరితో ఆయా రీచుల్లో పని ఉండదు, అయితే స్టాక్ యార్డు కాంట్రాక్టర్లు మాత్రం తమ పెత్తనాన్ని ( దుడ్డు ) కొనసాగిస్తున్నారు. ఏకంగా రిచుల్లోనే డెన్ లను ఏర్పాటు చేసుకుంటూ పలు రకాలుగా వసూళ్లు చేస్తూ తమ పనులు సాగించేస్తున్నారు.



అంతే కాదు ఏకంగా ఆ సంస్థ లీజుకు తీసుకున్న భూముల్లోనే కాంటాలను ఏర్పాటు చేసుకుంటూ అక్రమంగా దోచేస్తున్నారు. స్టాక్ యార్డు కాంట్రాక్టర్ల పలుకుబడి, రాజకీయ పెత్తనాల తో పాటు ( దుడ్డు ) సాయంతో ఎదురే లేకుండా రెచ్చిపోతుంటే ఆశాఖ చిరుద్యోగులు, సిబ్బంది ఏమి చేయలేని స్థితిలో మిన్నకుండి పోతున్నారు. ఉన్నతా ధికారులు దృష్టి సారించి పరిస్థితులు చక్కబెడుతారో లేక వారు ( దుడ్డు ) కు లొంగి పోతారో వెయిట్ అండ్ సీ.....

# కమలాపురం చిన్నోడు...కరాటే బుల్లోడు!

- **రాష్ట్రస్థాయి పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన అరవింద్**
- **చిన్న వయసులోనే మార్షల్ ఆర్ట్స్‌లో అద్భుత ప్రదర్శన**

**ఏటూర్ నాగారం క్రైమ్,ఫిబ్రవరి 23,(డిడి9 వార్త):**

చిన్న వయసులోనే కరాటేలో అసాధారణ ప్రతిభ కనబరుస్తూ కమలాపురం గ్రామానికి చెందిన బాలుడు రాష్ట్రస్థాయి పోటీలో గోల్డ్ మెడల్ సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. కష్టపడి సాధనతో మార్షల్ ఆర్ట్స్‌లో రాణిస్తున్న ఈ చిన్నారి, గ్రామీణ ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తున్నాడు. కమలాపురం గ్రామానికి చెందిన బాలుడు పంపన అరవింద్ రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు

ఇటీవల హైదరాబాద్లో నిర్వహించిన 21వ రాష్ట్రస్థాయి ఇంటర్ స్కూల్ మార్షల్ ఆర్ట్స్ కరాటే టోర్నమెంట్‌లో పలు జిల్లాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలు ఉత్కంఠభరితంగా సాగగా, ములుగు జిల్లాకు చెందిన పంపన అరవింద్ తన ప్రతిభతో ప్రత్యేకంగా నిలిచాడు. ధైర్యంగా, నైపుణ్యంతో పోటీపడి గోల్డ్ మెడల్ సాధించి జడ్జిల ప్రశంసలు అందుకున్నాడు.

చిన్న వయసులోనే కరాటేలో సమతుల్యమైన కదలికలు, వేగం, నియంత్రణ ప్రదర్శించిన అరవింద్‌కు మార్షల్ ఆర్ట్స్ కోచ్ మాస్టర్ రఫీక్ పాషా అభినందనలు తెలిపారు. సరైన శిక్షణ, కుటుంబ ప్రోత్సాహం ఉంటే భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా రాణించే అవకాశముందని ఆయన పేర్కొన్నారు.

అరవింద్ తల్లిదండ్రులు పంపన సంతోష్, ఇందుశ్రీలు సాధారణ కుటుంబానికి చెందినవారైనా, కుమారుడి ప్రతిభను గుర్తించి శిక్షణకు సహకరిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. బాలుడి నానమ్మ పంపన పార్వతి మాట్లాడుతూ, అరవింద్ కరాటేలోనే కాకుండా చదువులో కూడా మెరుగైన ప్రతిభ కనబరుస్తున్నాడని గర్వంగా తెలిపారు.

తాడ్వాయి మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) గడ్డిశ్రీనివాస్ కూడా



అరవింద్‌ను అభినందిస్తూ, మరింత కష్టపడి ఉన్నత స్థాయికి ఎదిగి జిల్లా పేరు దేశవ్యాప్తంగా నిలబెట్టాలని ఆకాంక్షించారు. పాఠశాల నిర్వహకులు కూడా ఈ విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.

# పసిబిడ్డను హత్య చేసిన వారిని శిక్షించాలి

- **కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జన్ను దేవేందర్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

కెవిపిఎస్ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు జన్ను దేవేందర్ మాట్లాడుతూ పసి బిడ్డను హత్య చేసిన అగ్రకుల దురాహంకారాలను కఠినంగా శిక్షించాలని ఆన్నారు. అంతకులందరిని 24 గంటల లోపే అరెస్టు చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. అగ్రకులాల పెత్తందారుల అరెస్టు చేయాలి కెవిపిఎస్ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు జన్ను దేవేందర్ మాట్లాడుతూ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మర గ్రామంలో రెండు నెలల పసి బిడ్డను అత్యంత కూరంగా అమన్వీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు శ్రీనివాస్ రెడ్డి మధుసూదన్ రెడ్డి సతీష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కన్నిరెడ్డి మరికొందరిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతో పాటు హత్య నేరం కింద కేసు నమోదు చేసి 24 గంటల్లో తక్షణమే రిమండ్ చేయాలని




కెవిపిఎస్ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు జన్ను దేవేందర్ మాట్లాడుతూ డిమాండ్ చేశారు పోలీసులు ఉన్నంత అధికారులను డిమాండ్ చేశారు. పాల్గొన్నవారు తప్పెట్ల రాజేందర్, భరత్, బిక్షపతి, నవీన్, నరేష్, డిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అసవుద్దీన్ ఓ ఐ సి కండ్లలో ఆనందం కోసమే

- **కామారెడ్డి ఎమ్మెల్యే ఇంటిపై దాడి**
- **బీజేపీ నేతలను అరెస్ట్ చేస్తున్నా ప్రభుత్వం**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

23 పిబ్రవరి సోమవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ అసవుద్దీన్ ఓ ఐ సి మెప్పు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి ఇంటిపై దాడి చెయ్యడమే కాకుండా అధికారంను అడ్డుపెట్టుకొని బీజేపీ నాయకుల పై అక్రమ కేసులు పెడుతూ అరెస్ట్ చేస్తున్నారని అన్నారు. అదేవిదంగా ఎమ్మెల్యే ను పర్మాచించడానికి కామారెడ్డి వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షున్ని అరెస్ట్ చేసి అసవుద్దీన్ ఓ ఐ సి కండ్లలో ఆనందం కోసం అరెస్ట్ చెయ్యడం ఏమిటని అన్నారు. ఇప్పటికైనా హిందువులు మేలుకోండి కాంగ్రెస్ ఎం ఐ ఎం ప్రభుత్వం హిందువులపై చేస్తున్నా దాడులనీ గమనించలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం హిందువులు లేకుండా చెయ్యడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం కాబట్టి ఇప్పటికైనా హిందువులు మేల్కొని కాంగ్రెస్ ను భూస్థాపితం చేసి హిందువుల మనోభావాలు కాపాడుకోవాలని అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి నేటి వరకు ఐ ఎం ఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం ను అడ్డుపెట్టుకొని హిందూ మహిళల పై హిందువుల గుడులపై కాంగ్రెస్ గుండాలుదాడులు చేస్తూ ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు అదేవిదంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు మేధావులు పత్రిక మిత్రులు ప్రజా సంఘాల నాయకులు హిందువులు పై దాడులు చేస్తున్నా ఎందుకు స్పందించడం లేదాని అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు షబ్బీర్ అలీ అరాచకం హిందువులపై దాడులకు ప్రోత్సహించడం వలనే కామారెడ్డి లో కాంగ్రెస్ ఎం ఐ ఎం హిందువుల పై దాడులు చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు అదేవిదంగా కామారెడ్డి ఎమ్మెల్యే ను అరెస్ట్ చెయ్యడమే కాకుండా పరమశించడానికి వెళ్తున్నా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ను అరెస్ట్ చెయ్యడం చూస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసవుద్దీన్ ఓ ఐ సి కోసం బీజేపీ నేతలను అరెస్ట్ చేస్తున్నారని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు.



# పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 24:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మన ప్రథమ పౌరుడు మహంకాళి స్వామి ని మరియు డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య ని 2వ డివిజన్ కార్పొరేటర్ వెంగల బాపుని, 47వ డివిజన్ కార్పొరేటర్ దాసరి సాంబామూర్తి ను ఘనంగా సన్మాణించిన పద్మశాలి సేవా సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బండారి రాజమల్లు, ప్రధానకార్యదర్శి బూర్ల దామోదర్,గౌరవ అధ్యక్షులు సిరిమల్లె జయరాములు, సలహాదారులు సిరిపురం నర్సయ్య, అనుమ సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు వంగ వీరస్వామి,మాజీ కోశాధికారి కొండి లక్ష్మీపతి,ఉపాధ్యక్షులు కానుగంటి నారాయణ, దీకొండ సత్య నారాయణ,ఆడెపు రాజమౌళి, సిరిపురం రమేష్,గోలి నాగేశ్వర్ రావు, గడ్డము జానకిరాములు,జెల్ల రాజేందర్, ఆడెపు రవి ,వేముల మోహనకృష్ణ, మహిళా సంఘం నాయకురాండ్లు ధౌటం శాంత, పోరాండ్ల శారద పోపా ప్రధానకార్యదర్శి ఆర్ ఎస్, మూర్తి యువజన సంఘము అధ్యక్షులు మాటేటి సతీష్, ప్రధాన కార్యదర్శి బొద్దుల వేణు, కోశాధికారి తాటికొండ రవీందర్. పాల్గొని విజయవంతం జేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తూ మీ శ్రేయోభిలాషి బూర్ల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# వసుంధర షాపింగ్ మాల్ & ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో..

**మణుగూరు. ఫిబ్రవరి 23 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కొత్తగూడెం పట్టణం లో వసుంధర షాపింగ్ మాల్ మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో, శ్రీకర హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరం మార్చి 1వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొత్తగూడెం లోని హోటల్ తాటిపల్లి రెసిడెన్సీ నందు జరుగుతుంది అని వారు తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ రాకేష్ కొమురవెల్లి (శ్రీకర హాస్పిటల్) పాల్గొని రోగులను పరీక్షించి అవసరమైన వైద్య సలహాలు అందించనున్నట్లు వెల్లడించారు. డాక్టర్ రాకేష్ కొమురవెల్లి రోబోటిక్ మోకాలి మార్పిడి,ఆర్థోస్కోపీ, ట్రామా చికిత్సలలో విశేష అనుభవం కలిగిన నిపుణులు అని వివరించారు.శిబిరంలో భాగంగా ఉచిత కన్సల్టేషన్,అవసరమైన వారికి మందుల పంపిణీ, డాక్టర్ సలహా మేరకు ఎక్స్ రే పరీ




క్షలు, మరియు సాధారణంగా 3000రూ విలువచేసే బోన్ మినరల్ డెన్సిటీ(బి ఎం డి) పరీక్ష ఉచితంగా నిర్వహించబడును అని అన్నారు.ప్రజలు ముఖ్యంగా మోకాలి నొప్పులు, ఎముకల సమస్యలు, జాయింట్ నొప్పులతో బాధపడుతున్న వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. మరిన్ని వివరాలకు ఈ నంబర్ లను (9866113630 9000992998)సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తాటిపల్లి. శంకర్ బాబు, జిల్లా అధ్యక్షురాలు(మహిళా విభాగం)తాటిపల్లి రాజేశ్వరి, జిల్లా కార్యదర్శి సీమకుర్తి. రాజమనోహర్, గునిపాటి.ఆనంద్, ప్రాజెక్ట్ చైర్మన్ తదితరులు హాజరు కానున్నారు.

# రోడ్డెక్కి నిరసన తెలిపిన ట్రైబల్ వెల్ఫేస్ హాస్టల్ విద్యార్థులు

**పాలకుర్తి ఫిబ్రవరి 23(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండలం గూడూరు లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో మౌలిక వసతుల లోపం తీవ్రంగా ఉందని విద్యార్థులు ఆరోపించారు. హాస్టల్‌లో సరైన తాగునీరు పరిశుభ్రమైన మరుగుదొడ్లు, సరిపడా పడకలు లేక ఇబ్బందులు పడుతున్నామని భోజనం నాణ్యత కూడా బాగోలేదని, మెరుగైన ఆహారం అందించాలని నిరసనకు దిగారు ఉదయం నుంచి హాస్టల్ ముందు రోడ్డుపై కూర్చొని విద్యార్థులు ధర్నా చేపట్టారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సంబంధిత అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు మద్దతుగా నిలిచారు





# ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం

- **కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి ఫిబ్రవరి 23( డిడి 9వార్త )**

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన ఆయన తక్షణ చర్యలకు సంబంధించిన అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఆయా దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు జాప్యం చేయక తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారిని చంపిన 8 మంది రెడ్లపై హత్యా కేసు నమోదు చేయాలి

**జనగామ ఫిబ్రవరి 23 (డిడి 9 వార్త )**

కలెక్టర్ చొరవ తీసుకుని తుకారంరెడ్డి సర్పంచ్ పదవి నుంచి తొలగించాలి నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవంలో రజక కుటుంబాన్ని అతిదారుణంగా కొట్టి రెండు నెలల బేబీని కాలితో తన్ని హత్య చేసిన హంతకులైన 8 మంది రెడ్ల మీద తక్షణం హత్య కేసు పెట్టడమే కాకుండా తుకారాం రెడ్డిని సర్పంచ్ పదవి నుంచి తొలగించాలని కలెక్టర్ ను కోరుకుంటున్నాం. ఎనిమిది మంది రెడ్లపై హత్యకేసు పెట్టె వరకు న్యాయం పోరాటం చేస్తామని దీక్షలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు

కార్యక్రమంలో వివిధ రజక సంఘాల రాష్ట్ర నాయకులు, రాజకీయ నాయకులు,నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్,పండగ సాయన్న సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి.కృష్ణ ముదిరాజ్ , రజక ఉద్యోగుల సంఘం నాయకులు రైల్వే శ్రీనివాస్,జిల్లా అధ్యక్షుడు గోవిందు బాలస్వామి , మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న, నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాజుల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి గున్న సురేష్,పట్టణ అధ్యక్షులు కొట్ర మల్లేష్, ప్రధాన కార్యదర్శి మల్లేష్,బిజినేపల్లి అధ్యక్షులు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ పథకాల కోసం ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వొద్దు కడియం శ్రీహరి

- **పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత**
- **కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్షా 116రూపాయల ఆర్థిక సహాయం**
- **సంక్షేమ పథకాల కోసం ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వొద్దు....**
- **అవినీతి, అక్రమాలు లేకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు.....**
- **మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.***

**జనగామ ఫిబ్రవరి 23(డిడి 9 వార్త ) బ్యూరో**



లింగాల ఘనపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగాల ఘనపూర్ మండలానికి సంబందించిన 39మంది కల్యాణ లక్ష్మిషాదీ ముబారక్ లబ్ధిదారులకు 39లక్షల 04వేల 524రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పంపిణి చేశారు.

అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభం అయిన సందర్బంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లు అవినీతి, అక్రమాలకు దూరంగా ఉంటూ గ్రామ అభివృద్ధి, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి నా వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. మార్చి మొదటి వారంలో లింగాల ఘనపూర్ మండల సర్పంచ్ లందరితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసుకుందామని ఆ సమావేశంలో మండలానికి సంబందించిన అన్ని అభివృద్ధి పనులపై వివరంగా చర్చించుకుందామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.

పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు కల్యాణ లక్ష్మి పథకం కొంత ఆర్థిక వెసులుబాటును కల్పిస్తున్నదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. ఇంట్లో ఆడపిల్ల పెళ్లి చేయాలి అంటే తల్లి దండ్రులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, కానీ ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఒక లక్ష 116 రూపాయలు ఎంతో భరోసా ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో రైతు సంక్షేమపైన, మహిళా సంక్షేమం పైన ప్రత్యేకించి కొత్తగా అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం పైన అప్పుల భారం ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి గారు పేద వర్గాల సంక్షేమనికి, సంక్షేమ పథకాల అమలుకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న నెల రోజులలో ప్రాసెస్ అయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో గాని, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల విషయంలో గాని, సీఎంఆర్ఎఫ్ విషయంలో గానీ, ఇతర ప్రభుత్వ పథకాల విషయంలో గాని ఎవరు కూడా ఒక్క రూపాయి వేరే వారికి ఇవ్వవలసిన అవసరం లేదని సూచించారు. మీకు రావలసిన ప్రభుత్వ పథకాలు మీ ఇంటికే వస్తాయని తెలిపారు. అవినీతి అక్రమాలను తగ్గించి సుపరిపాలన అందిస్తూ ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో వేగంగా ముందుకు తీసుకుపోవాలనే ఆలోచనతోనే ముందుకు వెళ్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో, సంక్షేమ పథకాల అమలులో మీ అందరి సహకారం కావాలని, మీ అందరి భాగస్వామ్యం కూడా కావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూకట్ల రాజు, మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, జిల్లా బిసి సేల్ అధ్యక్షుడు ప్రవీణ్, మండల పార్టీ అధ్యక్షుడు శివ కుమార్, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అగ్రకుల అహంకారానికి బలైన పసి ప్రాణం

- **మతోన్మాద కుల శక్తులకి అడ్డుకట్ట వేయండి**
- **ఎన్ని చట్టాలు ఉన్న మారని కుల మారణహోమం**
- **ఆ కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి**
- **కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి**




**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండలం కుమ్మెర గ్రామానికి చెందిన కీర్తి తన రెండేళ్ల బిడ్డను తన తల్లి చంద్రకళతో కలిసి జాతరకు వెళ్ళింది. తక్కువ జాతి అని గుళ్ళోకి రానివ్వకుండా ఆ కుటుంబం పై దాడి చేసి ఒక పసి ప్రాణాన్ని చంపేశారని సిపియుఎస్ రాష్ట్ర కార్యదర్శి ధైర్య వెంకన్న తెలిపారు. రెడ్డి సామజిక వర్గానికి చెందిన గుడి నిర్వాహకులు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పొందపరిచిన రాజ్యాంగంలోని చట్టాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కఠినమైన చట్టాలను అమలు చేయకుండా అగ్రకుల నాయకుల కోసమే ఈ ప్రభుత్వాలు నడుచుకుంటున్నాయి. దేశంలో ప్రతిరోజు ఏదో ఒకచోట దళితులపై దాడులు, హత్యలు, హత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. దళితుల పై జరుగుతున్నా ప్రతి దాడి వెనుక అగ్రకుల వారే ఉన్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో అగ్రకుల రెడ్డి చేతుల్లో హత్యకు గురైన చిన్నారి తల్లి మౌనికకు ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుకుంటూ ఇవాళ మనము రాజ్యాధికారం లేము కాబట్టి ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. అందుకే రాజ్యాధికారంలో లేని కులాలు అట్టడుగు స్థాయికి చేరి అన్యాయానికి గురై అంతరించిపోతాయి. కులమే ప్రధానంగా ఉన్న ఈ దేశంలో ఏ కులానికి ఆ కులం రాజ్యాధికారం దిశగా ముందుకు పోవాల్సిన అవసరం ఉన్నది. మహాత్మా జ్యోతిరావ్ పూలే, డాక్టర్ బి,ఆర్ అంబేద్కర్ సిద్ధాంతాల వెలుగులో కామ్రేడ్ మారోజు వీరన్న చూపిన మార్గంలో సబ్బండా కులాలు రాజ్యాధికారం కోసం సి పి యు ఎస్ ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి రూపొందించిన మా వాడాలో మా రాజ్యం ద్వారానే దళిత వర్గాలకు రాజ్యాధికారం సాధ్యమవుతుంది. ఇప్పటికైనా అగ్రకుల మనువాద బ్రాహ్మణ పార్టీలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీలంతా తక్షణమే రాజీనామా చేసి మా వాడాలో మా రాజ్యం కై పోరాడాలని పిలుపునిస్తూ... చిన్నారి మౌనిక హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుకుంటూ ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆ కుటుంబంలో ఉన్న ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తూ ఆ కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలనీ సి పి యు ఎస్ ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ధైద వెంకన్న తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం త్వరగా అందజేయండి

**అశ్వరావుపేట:ఫిబ్రవరి 23(డిడి 9వార్త)**

అశ్వరావుపేట నియోజకవర్గగౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు హైదరాబాద్ సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) విభాగాన్ని సందర్శించారు తమ నియోజకవర్గమైన అశ్వారావుపేట పరిధిలోని ఐదు మండలాలకు చెందిన అనారోగ్య బాధితులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బిల్లులను ఆర్థిక సహాయం కోసం సంబంధిత అధికారులకు అందజేశారు మొత్తం 270 మందికి సంబంధించిన బిల్లులను అందజేసి బాధిత కుటుంబాలకు త్వరితగతిన ఆర్థిక సహాయం మంజూరు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు పేద మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేయటమే కాకుండా ఎల్వోసి రూపంలో అత్యవసర సమయంలో ఖరీదైన సర్జరీలు కూడ ఉచితంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు





# మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ద్వారా ఉచిత వైద్య శిబిరం

**జనగామ ఫిబ్రవరి 23 (డిడి 9వార్త )**

గ్రామ సర్పంచ్ పోకల వెంకన్న ఆధ్వర్యంలో ఉచిత వైద్య శశిబిరం రఘునాతపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్తులకు బీపీ, షుగర్ పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

మొత్తం 110 మందికి పైగా గ్రామస్తులు వృద్ధులు మరియు మహిళలు శిబిరంలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ, జీవనశైలి మార్పులు, ఆహార నియమాలపై సూచనలు తెలియజేశారు .

25022026 బుధవారం రోజున ఉచితంగా బస్సు సౌకర్యం కలిపించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లి, అన్ని రకాల టెస్టులు స్కానింగ్ మరియు ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ ఇంచార్జి వెంకట్, డాక్టర్లు. జయ దీపిక, రుతుజా, ప్రత్యూష ,నర్సింగ్ సిబ్బంది, ఫార్మసీ సిబ్బంది గ్రామ సర్పంచ్ పోకల వెంకన్న ఉపసర్పంచ్ చింత నరేష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సింహా గ్యార నాగరాజు దొరగోళ్ళ పర్వతాలు మాటూరి పోశెట్టి దొరగోళ్ళ రాజు పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్ లను మరింత అభివృద్ధి చేయాలని కోరిన AMC చైర్మన్ ల ఫోరం

**జనగామ ఫిబ్రవరి23(డిడి9) వార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడు (రాజకీయ వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి సోమవారం ఉదయం గచ్చిబౌలి లోని వారి నివాసంలో కలిసి రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల సమస్యలు ,మార్కెట్ ల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకోవలసిన నిర్ణయాలను వారి దృష్టికి తీసుకువెళ్లిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ ల చైర్మన్ ల ఫోరం నాయకులు అదేవిధంగా రాష్ట్ సచివాలయంలో సురేందర్ కుమార్,( డైరెక్టర్ వ్యవసాయ శాఖ తెలంగాణ గారిని కలిసి పెండింగ్ లో ఉన్న ఔట్ సోర్స్(తాత్కాలిక ఉద్యోగుల జీతాలు త్వరగా ఇవ్వాలని మరియు పెండింగ్ లో ఉన్న బిల్లు చెల్లించాలని ప్రభుత్వం అధికారులను కోరిన ఫోరం నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర AMC చైర్మన్ ల ఫోరం అధ్యక్షులు గంగా రెడ్డి (నిజామాబాద్),గౌరవ అధ్యక్షులు మధుసూధన్ రెడ్డి(గడ్డి అన్నారం), ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్ (మేడ్చల్),ఉమ్మడి జిల్లాల AMC చైర్మన్ లు పుష్పా రెడ్డి(కూకట్ పల్లి),బనుక శివరాజ్ యాదవ్(జనగామ), చెందుపట్ల రాజిరెడ్డి(పరకాల), రాణి రవీందర్(కమలాపూర్),నల్లా అండాలు శ్రీరామ్(కోడకండ్ల),శ్వేతా వెంకట్( చేర్యాల), రమేష్(మద్దూర్), రాజు మరియు వివిధ AMC ల చైర్మన్ లు తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు

AMC చైర్మన్ ల ఫోరం, తెలంగాణ రాష్ట్రం

# నీళ్లు, నిధుల కోసమే "తెలంగాణను" కొట్లాడి తెచ్చుకుంది

- రేవంత్ రెడ్డి దేవాదుల పర్యటనతో స్థానిక ప్రజలకు ఎలాంటి లాభం లేదు
- పర్యటనల పేరుతో ప్రజాధనం వృధా చేయడం సరికాదు
- సీఎం రేవంత్ రెడ్డి దేవాదుల ప్రాజెక్టు" ను సందర్శించిన అభివృద్ధి శూన్యం
- కెసిఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి చెందింది
- కెసిఆర్ ను విమర్శించే అర్హత రేవంత్ రెడ్డికి లేదు
- రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పటం ఖాయం
- బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నే ములుగు జిల్లా అభివృద్ధి చెందింది
- ఏజెన్సీలోని" ఐదు" మండలాలను మంత్రి సీతక్క పట్టించుకోకపోవటం సరికాదు
- సీతక్కకు పంచాయతీరాజ్ శాఖ కన్నా పర్యటక శాఖ కేటాయిస్తే బాగుంటుంది
- ములుగు జిల్లా ప్రజలు సీతక్క కపట ప్రేమ ను గమనిస్తూనే ఉన్నారు
- ప్రజా సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగుతా
- బి.ఆర్.ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

నీళ్లు, నిధుల కోసమే" తెలంగాణను" కొట్లాడి తెచ్చుకుందని బి.ఆర్. ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారంములుగు జిల్లా లోని దేవాదుల ప్రాజెక్టును సందర్శించిన సందర్భంలో "నాగజ్యోతి "సోమవారం మీడియా కు ఓ ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదుల పర్యటన నేపథ్యంలో స్థానిక ప్రజలకు ఎలాంటి లాభం లేదని అర్థమైందని అన్నారు. పర్యటనల పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయడమే తప్ప స్థానిక ప్రజలకు ఎలాంటి లాభం జరగడంలేదని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి ఇప్పటికే మూడుసార్లు దేవాదుల ప్రాజెక్టును సందర్శించారని, అయినప్పటికీ ఎలాంటి అభివృద్ధి కల్పించడం లేదని ఆమె ఆరోపించారు. కెసిఆర్ హయాంలోనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందిందని అన్నారు. ముఖ్యంగా ములుగు ప్రాంత అభివృద్ధి కోసం కేసీఆర్ ములుగును జిల్లా చేయడంతో పాటు గ్రామాల అభివృద్ధి కోసం అనేక నిధులు విడుదల చేసి ఈ ప్రాంతా అభివృద్ధికి కృషి చేశాడని ఆమె పేర్కొన్నారు. అలాంటి కెసిఆర్ ను విమర్శించే అర్హత కూడా రేవంత్ రెడ్డికి లేదని నాగజ్యోతి ఉన్నారు. దేవాదుల ప్రాజెక్టును మూడుసార్లు సందర్శించిన రేవంత్ రెడ్డి ఇక్కడ జరిగిన అభివృద్ధి ఏమిటో బహిరంగ చర్చకు రావాలని ఆమె సవాల్ విసిరారు. ములుగు ఏజెన్సీ ప్రాంతంలోని ఏటునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాలను స్థానిక మంత్రి సీతక్క ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. టిఆర్ఎస్ హయాంలోనే ఆయా మండలాల్లో అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుంచి నేటి వరకు సీతక్క ఆ ఐదు మండలాల్లో ఎలాంటి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయలేదని ఆరోపించారు. మంత్రి సీతక్కకు పంచాయతీరాజ్ శాఖ కన్నా పర్యాటకశాఖ కేటాయిస్తే బాగుంటుందని నాగజ్యోతి ఏద్దేవా చేశారు. ములుగు జిల్లా ప్రజల పట్ల సీతక్క కపట ప్రేమను ప్రదర్శిస్తున్నారని, అది ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఆమె అన్నారు. రేవంత్ రెడ్డి దేవాదుల పర్యటనలో భాగంగా మంత్రి సీతక్క కలుగజేసుకొని ఏజెన్సీలోని ఐదు మండలాలకు మనం ఎలాంటి సహాయ, సహకారాలు అందించలేదని సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేయటాన్ని మనం ఏ విధంగా అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్కు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతానని, కాంగ్రెస్ పార్టీ అవినీతి అక్రమాలను ప్రజల ముందుకు తీసుకెళ్తానని ఆమె పేర్కొన్నారు.



**ఆ మండలాలకు సాగునీరు అందించాలి**

గంగారం, కొత్తగూడెం మండలాలకు పాకాల లో లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగునీటిని అందించాలని నాగజ్యోతి డిమాండ్ చేశారు. గంగారం,కొత్తగూడ మండలాల్లో సాగునీటి కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రామప్ప చెరువులో ఎలాగైతే దేవాదుల నీటిని లిఫ్ట్ ద్వారా విడుదల చేస్తున్నారో... అలాగే మరో లిఫ్ట్ పాకాల లో ఏర్పాటు చేసి గంగారం, కొత్తగూడ మండలాలకు సాగు నీటిని అందించాలని ఆమె డిమాండ్ చేశారు.అలాగే ఏటూరునాగారం, మంగపేట, తాడువాయి మండలాలకు కన్నాయిగూడెము మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బ్యారేజ్ నుంచి కాలువల ద్వారా సాగునీటిని అందించాలని ఆమె డిమాండ్ చేశారు. కాల్వ ద్వారా సాగునీటి అందించడం వీలుకాకుంటే లిఫ్ట్ ఏర్పాటు చేసి దాని ద్వారా రైతులకు సాగునీటిని అందించాలని అన్నారు.

కమిషన్ల కోసమే తుపాకుల గూడెం బ్యారేజ్ అంచనాలు పెంపు


కాంగ్రెస్ ప్రభుత్వం స్వార్ధ రాజకీయాలను అవలంబిస్తుందని నాగజ్యోతి అన్నారు. రూ. 6,000 వేల కోట్లతో ప్రారంభించిన దేవాదుల ప్రాజెక్టు పనుల్లో కమిషన్ల కోసమే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.18,500 వేల కోట్లకు అంచనా విలువను పెంచడం జరిగిందని ఆమె ఆరోపించారు. సమ్మక్క బ్యారేజ్ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు,రైతులకు త్రాగునీరు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, కుడుములు లక్ష్మీనారాయణ, లకవత్ నరసింహనాయక్,ఎట్టి జగదీష్,పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, ఆకుతోట చంద్రమౌళి, మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, యూత్ జిల్లా అధ్యక్షులు కోగిల మహేష్, కౌన్సిలర్లు బైకని సునీత, ఓదెలు, గోనెల భారత్, కోగిల లక్ష్మీ, బైకని అనూష సాగర్, మాజీ ఎంపీటీసీలు గొర్రె సమ్మయ్య, పోరిక విజయరాం నాయక్,మాచర్ల ప్రభాకర్, అజ్మీరా చందూలాల్, అనుముల సురేష్,మాజీ సర్పంచ్ గండి కుమార్, సర్పంచులు బానోతు సీతారాం, ఉప సర్పంచ్ అన్న తిరుపతి, పార్టీ నాయకులు కాకి పురుషోత్తం,గరిగ రఘు, ముంజల బిక్షపతి, చెదర సంతోష్, చల్లగురువుల తిరుపతి,రవిరమన్న, ములుగు జిల్లా నాయకులు కొమరం సిద్ధు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి వారి ఆలయ వార్షికోత్సవం..

- భక్తి శ్రద్ధలతో స్వామివారి పూజా కార్యక్రమాలను నిర్వహించిన కుల బాంధవులు.

**మణుగూరు. ఫిబ్రవరి 23 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని పి వి కాలనీ లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామివారి ఆలయంలో ఆలయ ఎనిమిదవ వార్షికోత్సవాన్ని సోమవారం నాడు ఘనంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.సోమవారం ఉదయం నుంచి గణపతి పూజ,పుణ్యాహావచనం, రక్షాబంధనం, మండప ఆరాధన, కలశ స్థాపన,పంచామృత అభిషేకం తదితర పూజా కార్యక్రమాలన్నీ అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.పద్మశాలి కుల బాంధవులు అందరూ పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం పెద్దలు మాట్లాడుతూ..పద్మశాలియులంతా ఐక్యతతో ముందుకు సాగాలని, సామాజిక, రాజకీయ రంగాలలో అభివృద్ధిని సాధించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా కూనవరం గ్రామ పంచాయతీ నుండి మూడవ వార్డు మెంబర్ గా గెలుపొందిన పద్మశాలి ముద్దుబిడ్డ మీడిదొడ్ల. లోకేష్ ను పద్మశాలి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.అనంతరం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.



# నేటి నుంచి వార్డు సభ్యులకు శిక్షణ

**మహాదేవపూర్ ఫిబ్రవరి 23( డిడి 9వార్త )**

నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు మండల అభివృద్ధి అధికారి రవీంద్రనాథ్ తెలిపారు.

మండలంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు మొదటి విడత అంబటిపల్లి, పెద్దంపేట, సూరారం, రాపల్లి కోట, ఎనకపల్లి, బెగులూరు, ఎలికేశ్వరం, బొమ్మపూర్, బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన వార్డు సభ్యులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మంగళవారం నుండి ఆదివారం వరకు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం అయిదు గంటల వరకు ఐదు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆయా పంచాయతీల వార్డు సభ్యులు శిక్షణలో పాల్గొనేలా పంచాయతీ కార్యదర్శులు చూడాలని అన్నారు.



# ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

- **కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి ఫిబ్రవరి 23( డిడి 9 వార్త )**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లకు తక్షణమే మార్క్ అవుట్ పూర్తి చేసి, బేస్ లెవెల్ నుండి రూఫ్ కాంక్రీట్ దశ వరకు పనులను వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై సోమవారం ఐడిఓసి కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ, పీఆర్, మున్సిపల్, ఎంపిడివోలతో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, గ్రౌండింగ్,టు బీహెచ్‌కే గృహాల సముదాయాల పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా మండల వారీగా పురోగతిని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం నాలుగు వేల ఒక వంద అరవై అయిదు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, అందులో యాభై ఎనిమిది ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలిన నాలుగు వేల ఒక వంద ఏడు ఇళ్లలో ఎనిమిది వందల తొంబయ్ ఎనిమిది ఇళ్లు ప్రారంభ దశలో, అయిదువందల ఎనభైరెండు బేస్ లెవెల్ దశలో, వెయ్యి తొంభైరెండు రూఫ్ లెవెల్ దశలో, నాలుగువందల ఎనభైఒక రూఫ్ కాంక్రీట్ దశలో ఉండగా, వెయ్యి యాభైనాలుగు ఇళ్లకు మార్క్ అవుట్ చేయాల్సి ఉందని తెలిపారు. లబ్ధిదారులను సమన్వయం చేస్తూ పనులు నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమని, అర్హులైన ప్రతి నిరూపేదకు గృహం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. యంత్రాంగం సమన్వయంతో పని చేసి, మంజూరైన ఇళ్లన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, అన్ని మండలాల ఎంపిడివోలు, గృహ నిర్మాణ శాఖ డీఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25న. కామ్రేడ్ కత్తెరమల్ల పోచన్న, అరుముల్ల భూమన్నల 34 వ. వర్ధంతి జయప్రదం చేయండి

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 24:**

ఈరోజు ప్రగతిశీల యువజన సంఘం(పి వై ఎల్ ) టౌన్ ముఖ్యుల సమావేశం గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో జరిగింది. ఈనెల 2026. ఫిబ్రవరి. 25 నాడు జరిగే కత్తెరమల్ల పోచన్న, ఆరుముల్ల భూమన్న ల 34వ. వర్ధంతి సభ ను ప్రగతి శీల యువజన సంఘం (పీ వై ఎల్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామగుండం హౌసింగ్ బోర్డ్ కాలనీ లో ఉదయం 11.గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఈ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ధర్మేందర్ కోరారు,ఈ సందర్భంగా పీ వై ఎల్ జిల్లా అధ్యక్షులు కాశీపేట ధర్మేందర్. మాట్లాడుతూ కామ్రేడ్ కత్తెరమల్ల పోచన్న ప్రగతిశీల యువజన సంఘం లో యువతను చెడు మార్గంలో పోకుండా కూడగట్టి అనేక యువజన వ్యతిరేక పోరాటాలను నిర్వహించినాడు పోచన్న ఎదుగుదలను చూసి ఓర్వలేక ఆనాడు కొంతమంది విప్లవ ముసుగులో అరాచక శక్తులు కామ్రేడ్ కత్తెరమల్ల పోచన్న ను అత్యంత దారుణంగా హత్య చేయడం జరిగింది.ఇదే క్రమంలో కామ్రేడ్ ఆరు ముళ్ళ భూమన్న ను ఆదిలాబాద్ జిల్లా లో పోలీసులు బూటకపు ఎన్కౌంటర్లో చేయడం జరిగింది అని ఈ ఇద్దరు కాంగ్రెస్ మరణించి నేటికీ 34 సంవత్సరాలు అవుతుందని ఈ కామ్రేడ్స్ యొక్క ఆశయ సాధన కోసం ప్రతి సంవత్సరం వర్ధంతి సభలు నిర్వహిస్తూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కామ్రేడ్ కత్తెరమల్ల పోచన్న, ఆరుముల్ల భూమన్న లు అందించిన పోరాట స్ఫూర్తితో బలమైన యువజన పోరాటాలు నిర్మించాలని అన్నారు. ఈ యొక్క సభ కు పార్టీ,ప్రజా సంఘాల నాయకులు,యువకులు, ప్రజలు, విప్లవ శక్తులు, సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క సమావేశంలో పీ వై ఎల్ గోదావరిఖని పట్టణ నాయకులు గుజ్జుల అవినాష్,శ్రీకాంత్,ప్రేమ్ కుమార్, శ్రీనివాస్, సంతోష్. పాల్గొన్నారు.




# మెడికల్ బోర్డు పునరుద్ధరణ, సొంత ఇంటి పథకం అమలు చేస్తాం

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 24:**

శ్రీరాంపూర్ ఏరియాలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఐ ఎన్ టి యూ సి,సెక్రటరీ జనరల్ శ్రీ బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. మెడికల్ బోర్డు పునరుద్ధరణ, సొంత ఇంటి పథకం అమలు, మారుపేర్ల మార్పు వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో అమలు చేయిస్తామని హామీ ఇచ్చారు.గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు గడిచినా కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా రాజకీయ ప్రయోజనాలకే ఏఐటీయూసీ,పని చేస్తోందని ఆయన ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో అక్రమ పొత్తులు పెట్టుకుని రాజకీయ లాభాల కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. స్ట్రక్చర్ మీటింగ్‌ను బహిష్కరించడం సిగ్గుచేటని, అనంతరం ప్రాతినిధ్య సంఘంగా ఐ ఎన్ టి యూ సి,చొరవతో మళ్లీ సమావేశం ఏర్పాటు చేయించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సహకారం పొందుతూ అదే పార్టీని విమర్శించడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో చర్చించి—




- ఉద్యోగాల వయోపరిమితి 35 నుంచి 40 సంవత్సరాలకు పెంపు
- కాంట్రాక్టు కార్మికులకు బోనస్
- కోటి రూపాయల ప్రమాద బీమా
- సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం

వంటి సంక్షేమ పథకాలను అమలు చేశామని గుర్తు చేశారు.అలాగే కార్మికుల సొంత ఇంటి పథకం, పర్క్స్‌పై ఆదాయపన్ను మాఫీ వంటి ఎన్నికల హామీల అమలుపై మంత్రులతో విస్తృతంగా చర్చించామని తెలిపారు. ఈ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా త్వరితగతిన పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు.గత పదేళ్లుగా సింగరేణిని దోచుకున్న బి ఆర్ ఎస్ టి బి జి కే ఎస్,నాయకులను కార్మికులు తిరస్కరిస్తున్నారని పేర్కొంటూ, రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంధ ఐ ఎన్ టి యూ సి,ను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మికులను కోరారు.శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, వికాస్ కుమార్, నరేందర్, కలవెన శ్యామ్, ఏనుగు రవీంద్ర రెడ్డి, తిరుపతి రాజు, భీమ్ రావు తదితరులు, కార్పొరేటర్లు మరియు మేయర్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని మంత్రి వివేక్ ఖూనీ చేస్తున్నారు

- **అంగబలం,అర్ధబలం,అధికార మదంతో దౌర్జన్యంచేస్తున్నా మంత్రి వివేక్ ఖబర్దార్**
- **మంత్రి వివేక్ బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉంది ములుగు జిల్లా బిఆర్ఎస్ దళిత నాయకులు**



**మంగపేట,ఫిబ్రవరి 23డీడీ 9 వార్త**

చెన్నూరు మున్సి పాలిటీలో ప్రజలు తీర్పు ఇచ్చి కార్పొరే టర్లను గెలిపిస్తే ఆ తీర్పును గౌరవించా ల్సింది పోయి పోలీసుల అండతో అధికార మదంతో ప్రతిపక్ష నాయకులు చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ చేపించ డం అక్రమంగా నిర్బం ధించడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టని ములుగు జిల్లా బిఆ ర్ఎస్ దళిత నాయ కులు చీట్టిమల్ల సమ్మయ్య అన్నారు. ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు మంగపేట మండల రాజుపేటలో ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ దళిత నాయకుల సమావేశం అయన మాట్లాడుతూ తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కనిపిస్తున్న దృశ్యం ప్రజాస్వామ్యమా?లేక ధనస్వామ్యమా? అనే అనుమానం కలగక మానదు అధికారం.. అహంకారం అక్రమ నిర్బంధంతో ఉద్యమ నాయకుడు బాల్క సుమన్‌పై జరుగుతున్న దాడులు ఆయనను అక్రమంగా జైల్లో పెట్టడం కేవలం భయాందోళనలను సృష్టించే పిరికిపంద చర్య మంత్రి వివేక్ తనకున్న వేల కోట్ల ఆస్తుల అహంకా రంతో పోలీసులను పావులుగా వాడు కుంటూ సామాన్యు లపై, ప్రజా ప్రతినిధులపై అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను తుంగలో తొక్కి,ఆర్థిక బలంతో రాజకీయం చేయాలని చూడటం సిగ్గుచేటు పదవుల కోసం పాకులాట విలువలు లేని రాజకీ యంపూటకో పార్టీ మారి పదవుల కోసం ఎవరి కాళ్ళకైనా మొక్కే సంస్కృతి మంత్రి వివేక్ ది అని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ప్రజా సంక్షేమాన్ని వదిలేసి కేవలం రాజ కీయ కక్ష సాధింపులే ధ్యేయంగా పని చేస్తు న్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలం దగ్గరప డింది అర్థబ లంతో అధికారాన్ని కొనాలని చూస్తే,అదే ప్రజలు రేపు మిమ్మల్ని కాలగర్భంలో కలిపే యడం ఖాయం అని హెచ్చరిం చారు.ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ దళిత నాయకులు బియ్యం శ్రీను,నిమ్మగడ్డ ప్రవీణ్,కర్రీ శ్రీను ,బోడ ప్రసాద్,నిట్ట శ్యాం ప్రసాద్,పతేమ్ సందీప్, పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

- (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనింగ్ కమిటి మెంబర్ మిద్దెల సత్యనారాయణ.
- జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ఉన్న జిల్లానే కాకుండా తెలంగాణ ఎర్త్ వైడ్ ఫ్రీ బస్సు పాసు ఇవ్వాలి.
- పీఆర్ జిఐ,ఆర్ఎన్ఐ, రిజిస్ట్రేషన్ ఉన్న పత్రికలకు గతంలో మాదిరిగా అక్రెడిటేషన్లు ఇవ్వాలి.
- జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్వో సంగీత కు వినతి..!

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఫిబ్రవరి23):::**

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని(టిడబ్ల్యుజేఎఫ్) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటి మెంబర్ మిద్దెల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్వో సంగీత కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రన్నీ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ ఉన్న జిల్లానే కాకుండా తెలంగాణ ఎర్త్ వైడ్ ఫ్రీ బస్సు పాసు ఇవ్వాలని పిఆర్ జిఐ,ఆర్ఎన్ఐ, రిజిస్ట్రేషన్ ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని జర్నలిస్టుల పిల్లలకు ఎంతవరకు చదివితే అంతవరకు ప్రైవేటు పాఠశాలలు, మరియు కళాశాలల్లో ఉచిత విద్యను అందించాలని పిఆర్ జిఐ, ఆర్ఎన్ఐ, పత్రికల జర్నలిస్టులకు నివాసయోగ్యమైన ప్రాంతాల్లో ఇంటి స్థలం కేటాయించి ఇల్లు కట్టుకోవడానికి పూచీకత్తు లేకుండా రుణ సదుపాయం కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న మాదిరిగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని జర్నలిస్టులకు ఉచిత భీమా సౌకర్యం కల్పించాలని చనిపోయిన జర్నలిస్టుకు రూపాయలు



10లక్షల బీమా సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు ఇప్పటికే నూతనంగా తీసుకొచ్చిన జీవో 252 ప్రకారం జర్నలిస్టులతో పాటు డెస్క్ జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ కార్డుల విషయంలో అన్యాయం జరిగే పరిస్థితి నెలకొందనీ కాబట్టి జీవో సవరణతో పాటు అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ బేధాభిప్రాయాలు లేకుండా చిన్న మధ్యతరగతి పత్రికలకు ఎలాంటి తేడాలు లేకుండా చిన్న మధ్యతరగతి పత్రికల్లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు కూడా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలని అదేవిధంగా ఎంప్యానల్ మెంట్ లేని పత్రికలకు కూడా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలని కోరారు స్పందించిన డిఆర్వో సంగీత సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు ఆలుగొండ శీనయ్య, మల్లేష్,మధు, అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పర్వతాలు, మల్లేష్, ప్రశాంత్ రమేష్ ,మహేందర్, నరేందర్, రాము, నరేందర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు ..

# కొమ్మూరి, ధన్వంతి ఇంటి ముందు చావు డప్పు కొడుతాము

- బ్రిడ్జి సాధన సమితి హెచ్చరిక



**జనగామ ఫిబ్రవరి23(డిడి9) వార్త**

జనగామ మండలంలోని చిట కోడూరు, గానుగుపహడ్ బ్రిడ్జిల నిర్మాణం కోసం అధికార పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లకావత్ ధనవంతి ఇళ్ళ ముందు డప్పు చాటింపు చేస్తామని బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షులు యాసారపు కరుణాకర్ హెచ్చరించారు. సోమవారం జనగామలో జరిగిన బ్రిడ్జి సాధన సమితి సర్వసభ్య సమావేశంలో పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్ణాకర్ మాట్లాడుతూ బ్రిడ్జి సాధన ఉద్యమకాలను జైలుకు పంపించడంలో ముందున్న అధికార పార్టీ నాయకులు బ్రిడ్జిని నిర్మించడంలో శ్రద్ధ చూపాలని కోరారు. వర్షాకాలం, చలికాలం అయిపోయిన సందర్భంగా ఇప్పుడు వేసవి లో పనులు ప్రారంభిస్తే వర్షాకాలం వరకు పనులు పూర్తి అవుతాయన్నారు. ఈ వర్షాకాలంలో చీటకోడూర్ కల్వర్టు కొట్టుకుపోవడం వల్ల మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రజలు చాలా ఇబ్బందులు పడినారు అని ప్రభుత్వం ఇప్పటికీ అయినా మేల్కొని పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రిడ్జి సాధన ఉద్యమకారులు బాల్నే ఉమాపతి గౌడ్, రావుల రఘు గౌడ్, రాజు, కర్ల యెలందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో భోజనంపై విద్యార్థినుల ఆందోళన – ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆకస్మిక తనిఖీ

**పాలకుర్తి ఫిబ్రవరి 23(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండలంలోని గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లో సరైన భోజనం అందించడం లేదని ఆరోపిస్తూ విద్యార్థినులు ఆందోళన చేపట్టారు. మెనూ ప్రకారం ఆహారం ఇవ్వడం లేదని, నాణ్యత లేని భోజనం అందిస్తున్నారని, పలు రోజులుగా సమస్యను తెలియజేసినా పరిష్కారం కాలేదని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆరోగ్యం దెబ్బతింటోందని, చదువుపై కూడా ప్రభావం పడుతోందని వారు పేర్కొన్నారు

విషయం స్థానిక శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి గారి దృష్టికి వెళ్లగా వెంటనే స్పందించారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించిన వారు, నేరుగా విద్యార్థినులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఒక్కో విద్యార్థినితో మాట్లాడి భోజన నాణ్యత, మెనూ అమలు, వసతి సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ వంటశాలను పరిశీలించి, ఆ రోజు సిద్ధం చేసిన భోజనాన్ని తనిఖీ చేశారు. బియ్యం, కూరగాయలు, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు, సరఫరా రికార్డులు, హాజరు పట్టికలు తదితర పత్రాలను కూడా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించడంలో లోపాలు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే గారు, గూడూరు హాస్టల్ పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియజేశారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోషకాహారం అందించడం ప్రభుత్వం బాధ్యత అని స్పష్టం చేశారు. తక్షణమే విచారణ జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు..విద్యార్థుల



ఆరోగ్యం, చదువు విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ప్రభుత్వ పథకాల అసలు ఉద్దేశ్యం విద్యార్థుల సంక్షేమం. అందుకు అనుగుణంగా హాస్టళ్లలో ఆహారం, వసతి, పరిశుభ్రత విషయంలో ప్రమాణాలు తప్పక పాటించాలి అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఇకపై హాస్టల్ నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు..

ఎమ్మెల్యే గారి తక్షణ స్పందనతో విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను ప్రత్యక్షంగా విని, వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య త్వరితగతిన పరిష్కారమవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు..







# నిరుపేద ఒంటరి మహిళకు సొంత ఇల్లు నిర్మాణం చేపట్టిన అంతర్గాం సర్పంచ్ ఆంగోత్ రవి నాయక్, మిత్రబృందం

**డిడి9వార్త / పెద్దపల్లి ఫిబ్రవరి 24:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామానికి చెందిన వరాల సుగుణ అనే యువతి గత కొద్ది సంవత్సరాల నుండి కూలిపోయినటువంటి ఇంటిలో నివసించడం జరుగుతుంది.ఆమెకు తోడు ఎవరూ లేకపోవడంతో ఆ కూలిపోతున్నటువంటి ఇంటిని ఎవరు కూడా పట్టించుకునే నాథుడు లేకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే ఆ గాలులకు, వర్షానికి గొడలు కొద్దికొద్దిగా కూలిపోవడం జరుగుతుంది. ఆ గృహిణి ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని జీవనం కొనసాగించడం జరుగుతుంది. ఆ సమస్యను తెలుసుకున్నటువంటి గ్రామ సర్పంచ్ రవి ఆమె ఇంటి వద్దకు వెళ్లి ఆమె సమస్యను తెలుసుకొని తక్షణమే సర్పంచ్ రవి నాయక్ ఆమెకు నూతన గృహం నిర్మిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగానే సర్పంచ్ రవి నాయక్, వారి మిత్రబృందం సహకారాలతో ఈ మహిళకు ఇల్లు నిర్మించడం జరుగుతుంది.ఈ శుభ కార్యక్రమానికి ముందుకు వచ్చినటువంటి సర్పంచ్ రవి నాయక్ ,వారి మిత్రబృందానికి వరాల సుగుణ, గ్రామ ప్రజలు అభినందనలు తెలియడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంగోతు రవి నాయక్, వారి మిత్ర బృందం ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సాక్షి బ్యూరో చీఫ్ తూమాటి భద్రారెడ్డి మర్యాద పూర్వక భేటీ..

- **నూతన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం.**

**మణుగూరు. ఫిబ్రవరి 23 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సాక్షి దినపత్రిక బ్యూరో చీఫ్ తూమాటి భద్రారెడ్డి, దాత్రిక రతన్ మణుగూరు మండలంలోని ప్రజా భవన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పరస్పర అభివాదాలు పంచుకుని ప్రాంతీయ అభివృద్ధి అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు. అనంతరం వారి నూతన వాహనాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుభారంభం చేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు రాష్ట్ర మంత్రుల ప్రకటన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు మరియు ఉద్యమకారులకు తీపి కబురు

**జనగామఫిబ్రవరి 23(డిడి9) వార్త**

తెలంగాణ హైకోర్టు తీర్పు మరియు రాష్ట్ర మంత్రుల ప్రకటన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు మరియు ఉద్యమకారులకు తీపి కబురు అని నేడు జిల్లా కేంద్రంలో పత్రికా విలేకరులతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈగం శ్రీనివాస్ మాట్లాడుతూ. హైకోర్టులో ఉద్యమకారుల ఫోరం తరపున పిటిషన్లు వేయగా హైకోర్టు జడ్జి వారి న్యాయమైన కోరికలను వెంటనే అమలు పరచాలని ఫ్రీడమ్ ఫైటర్ శాఖకు ఆదేశాలు జారీ చేయడం హర్షనీయం అని అన్నారు లాయరు కరుణాకర్ రెడ్డి వాదించగా హైకోర్టు జడ్జి విజయసేన్ రెడ్డి స్పందించి ఉద్యమకారుల కుటుంబ బాధలను వారు పడే గోసలను ఆలోచించి ఆదేశాలు జారీ చేయడం జరిగింది అని అన్నారు. డాక్టర్ చీమ శ్రీనివాసరావు 8 సంవత్సరాల సుదీర్ఘ పోరాటానికి నేడు న్యాయం జరిగిందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు పిసిసి ప్రెసిడెంట్ గా ఉన్న సమయంలో సీమ శ్రీనివాసరావు వారిని మర్యాదపూర్వకంగా కలసి. ఉద్యమకారుల గోసలను. బాధలను. వారికి వివరించి ఇందిరమ్మ 6 గ్యారంటీలలో ఒక భాగం ఏర్పాటు చేపించడం జరిగిందన్నారు నేడు రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మరియు పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ నెల రోజులలో సబ్ కమిటీ ఏర్పాటు చేసి అమరవీరుల కుటుంబాలను మరియు ఉద్యమకారులను. గుర్తించి వారికి 250 గజాల స్థలం మరియు 25 వేల పెన్షన్, గుర్తింపు కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని మాట్లాడడం జరిగిందన్నారు. ఈనాడు కొంతమంది పని కట్టుకొని చీమా శ్రీనివాసరావుకి ఎక్కడ క్రెడిట్ దక్కుతుందో అని లోలోపల బాధపడుతూ ఎన్నో కుట్రలు చేస్తూ పెయిడ్ వర్కర్లను సృష్టించుకుని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులను బదనాం చేసే విధంగా వారి మనసును గాయపరుస్తున్నారు 14 సంవత్సరాలు వాడుకొని పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా ఏనాడు అమరవీరుల కుటుంబాలను కానీ ఉద్యమకారులను కానీ పట్టించుకున్న పాపాన పోలేదు నేడు మేము అది చేసినం ఇది చేసినము అనుడు ఎంతవరకు నిజం. యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి మొత్తం తెలుసన్నారు. మీరు ఎన్ని వేషాలు వేసినా ప్రజలు మిమ్మల్ని నమ్మే రోజులు



పోయాయి.ఏది ఏమైనా న్యాయం ఏదో ఒక రోజు తప్పకుండా గెలుస్తుందని హైకోర్టు ఈ తీర్పు ద్వారా ప్రజానీకానికి తెలపడం జరిగిందన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రతి ఉద్యమకారుడు మహిళా ఉద్యమకారులు చీమ శ్రీనన్న వెంటే ఉంటారన్నారు

# మణుగూరులో నిద్ర మాను వృక్షాల నరికివేతపై అటవీ శాఖ స్పందించాలి

- **కొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ ఏవో కె.యస్. ఎన్ మూర్తి కి ఫిర్యాదు చేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు**

**మణుగూరు. ఫిబ్రవరి 23 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు ఏరియాలో నిద్రమాను వృక్షాల నరికివేత పై అటవీ శాఖ స్పందించాలని కోరుతూ సోమవారం నాడు జిల్లా ఫారెస్ట్ ఏవో కె ఎస్ ఎన్ మూర్తి కి ఫిర్యాదు చేసినట్లు మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మణుగూరు ఏరియా సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సుమారు యాభై సంవత్సరాలు వయసున్న సింగరేణి ప్రారంభ దశలో నాటిన నిద్రమాను వృక్షాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా నరకించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని. కాండం మరియు కొమ్మలు మాయం చేశారనీ ఆయన ఆరోపించారు, వీటి మీద విచారణ చేసి హరిత చట్టం ప్రకారం వారి మీద తగు చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ విషయంపై అటవీ శాఖ స్పందించకపోతే గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించనున్నట్లు తెలిపారు అంతేకాకుండా పీవీ కాలనీలో అనుమతి లేకుండా నరికించిన ఇతర వృక్షాలపై కూడా విచారణ జరిపించి చెట్లను నరకకుండా పర్యావరణ పరిరక్షణ తగు చర్యలు చేపట్టాలని కోరారు.






# సింగరేణి బొగ్గు ఉత్పత్తి రాబోయే సవాళ్ళ అంశాలపై చర్చ

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 24:**

ఈరోజు స్థానిక ఇల్లందు క్లబ్ నందు *బొగ్గు పరిశ్రమలో మార్కెట్ నుండి వస్తున్నటువంటి నూతన సవాళ్లను దృష్టిలో పెట్టుకొని బొగ్గు నాణ్యత మరియు కస్టమర్ అవసరాల దృష్ట్యా సింగరేణి లో బొగ్గు ఉత్పత్తి రాబోయే సవాళ్లను ఏ విధంగా అదిగమించాలి అనే అంశం పై సింగరేణి మార్కెటింగ్ క్వాలిటీ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రామగుండం రీజియన్ అధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది.ఇట్టి కార్యక్రమం జి.యం క్వాలిటీ కోర్పొరేట్ రవికుమార్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా సింగరేణి సంస్థ డైరెక్టర్ ఆఫరేషన్ యల్. వి సూర్య నారాయణ మరియు పి వెంకన్న జాదవ్ ఐ. ఆర్. టి.ఎస్ ఇ.డి( కోల్ మూవ్ మెంట్ ) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ మరియు అర్జీ. 1 జియం. లలిత్ కుమార్, జి. యం మార్కెటింగ్ & కో ఆర్డినేషన్ తాడబోయిన శ్రీనివాస్ గారు , జి. యం క్వాలిటీ కోర్పొరేట్ రవికుమార్ , మరియు అర్జీ రీజియాన్ లోని జనరల్ మేనేజర్లు రీజియన్ క్వాలిటీ జనరల్ మేనేజర్లు, వివిధ గనుల ఏజెంట్స్, మేనేజర్లు అసిస్టెంట్ మేనేజర్లు ఏరియా కోల్ క్వాలిటీ అధికారులు, మైన్స్ క్వాలిటీ అధికారులు అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి డైరెక్టర్ ఆపరేషన్స్ గారు మాట్లాడుతూ కస్టమర్స్ ని మనము ఏ విధంగా సంతృప్తి పరచాలి సంస్థ ఏ దిశగా అభివృద్ధి పథంలో వెళ్లాలి అనేదాని మీద సమీక్ష సమావేశం ద్వారా ఉన్నటువంటి అధికారుల నుండి క్షేత్ర స్థాయి లో పని చేసే ఉద్యోగికి కూడా నాణ్యత పై ప్రత్యేకమైన అవగాహనా అవసరమని తెలిపారు. ప్రస్తుతం రామగుండం రీజియన్ లో కస్టమర్స్ బొగ్గు తీసుకోడానికి సిద్ధం గా ఉన్నారని మార్కెట్ ను కాపాడుకొనేలా 100% గ్రేడ్ సాటిస్ఫాక్షన్ సాధించేలా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.ఎం. క్వాలిటీ ఆర్జీ. రీజియన్ పి.వీరభద్ర రావు, ఆర్జీ.1,2,3,ఎ.యల్.పి జియం బి.వెంకటయ్య, మధుసూదన్ ఏజెంట్స్, మేనేజర్లు అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండలంలో గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ గారి 287వ జయంతి ఉత్సవాలు


- **సమాజానికి సన్మార్గం చూపిన సేవాలాల్ మహారాజ్ బోధనలు స్ఫూర్తిదాయకం - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి ఫిబ్రవరి 23(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండలంలో గిరిజనుల ఆరాధ్య దైవం అయిన సంత్ సేవాలాల్ మహరాజ్ గారి 287వ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు జిల్లా అధికారులు, వివిధ మండలాల అధికారులు, హాజరై ఘనంగా నిర్వహించారు

జయంతి సందర్భంగా మహరాజ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజన సోదర సోదరీమణులతో కలిసి శోభాయాత్రలో పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా గిరిజన యువత, మహిళలు, పెద్దలు భారీ సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేశారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ గారు గిరిజన సమాజానికి మార్గదర్శకులు, సమానత్వం, సేవా భావం, ధైర్యసాహసాలకు ప్రతీక అని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో మరిన్ని కార్యక్రమాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు.. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ..* సంత్ సేవాలాల్ మహరాజ్ గారి ఆశయాలు గిరిజనుల ఐక్యతకు పునాది అని తెలిపారు. గిరిజన హక్కుల పరిరక్షణలో తమ వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగుతుందని అన్నారు. యువత మహరాజ్ గారి బాటలో నడిచి సమాజాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకల సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తంగా పాలకుర్తి మండలంలో సంత్ సేవాలాల్ మహరాజ్ గారి 287వ జయంతి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచాయి





# క్రీడల్లో రాణించాలి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి

- సైబరాబాద్ సీపీ డా.ఎం. రమేష్
- సమిష్టి కృషితోనే స్పోర్ట్స్ మీట్ విజయవంతం
- ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(ఫిబ్రవరి23):::** పోలీసు సిబ్బంది విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అదే సమయంలో వ్యక్తిగత జీవితంలో ఆర్థిక క్రమశిక్షణతో మెలగాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ సూచించారు.ఈ నెల 18వ తేదీ నుంచి 21 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన '4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026' విజయవంతం కావడానికి కృషి చేసిన సిబ్బందిని సోమవారం ఆయన అభినందించారు. గచ్చిబౌలిలోని కమిషనరేట్ ఆడిటోరియంలో ఈరోజు జరిగిన ఈ కార్యక్రమంలో,పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను సీపీ ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. స్పోర్ట్స్ మీట్ విజయవంతం కావడంలో అన్ని విభాగాల సిబ్బంది శక్తి వంచన లేకుండా సమిష్టిగా కష్టపడ్డారని గుర్తు చేశారు. క్రీడల్లో పాల్గొన్న సిబ్బంది ఎటువంటి గాయాలు లేకుండా క్షేమంగా యూనిట్లకు తిరిగి వెళ్లడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో జరగబోయే అన్ని క్రీడల్లోనూ సైబరాబాద్ పోలీసులు ఇదే ఉత్సాహంతో రాణించాలని ఆకాంక్షించారు.క్రీడల్లో ప్రతిభ ఉన్న సిబ్బందిని గుర్తించి, వారికి తగిన శిక్షణ అందిస్తామని, తద్వారా జాతీయ స్థాయి పోటీల్లోనూ పతకాలు సాధించేలా ప్రోత్సహిస్తామని తెలిపారు.

**వృత్తి నైపుణ్యం కుటుంబ బాధ్యత:**

సిబ్బంది తమ విధుల్లో ఉత్పాదకతను పెంచుకోవాలని, వారి తద్వారా కుటుంబ సభ్యులకు నాణ్యమైన సమయాన్ని కేటాయించే అవకాశం ఉంటుందని సీపీ పేర్కొన్నారు.కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాలనుకునే వారికి పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు.తెలంగాణ పోలీస్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఎవరి దగ్గరైనా వినూత్న ఆలోచనలు ఉంటే నేరుగా తనను కలిసి నిస్సంకోచంగా చెప్పవచ్చన్నారు.

**ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తం:**

పోలీసు సిబ్బంది ఆర్థిక వ్యవహారాల్లో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సీపీ సూచించారు.అధిక లాభాల ఆశతో ఎక్కువ వడ్డీకి డబ్బులు పెట్టి మోసపోవద్దని, బ్యాంక్ వడ్డీ కంటే ఎక్కువ ఇస్తామనే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎవరైనా సహచర సిబ్బంది అధికంగా అప్పులు చేస్తున్నట్లు గమనిస్తే, తోటివారు సరైన మార్గనిర్దేశం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఈసీఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏసీపీ షమీర్, సీఎస్‌డబ్ల్యూఏసీపీహనుమంతరావు,ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సి సి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ ధారవేణి సాయికుమార్.



**డిడి9వార్త /పెద్దపల్లి ఫిబ్రవరి 23:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఇసంపేట గ్రామం గ్రామంలోని మల్లన్న గుడి వద్ద నుండి ఊరి వరకు సిసి రోడ్డు పనులను సర్పంచ్ దార వేణి సాయికుమార్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ సాయికుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను ప్రతి ఒక్కటి నెరవేరుస్తున్నానని తెలియజేయడం జరిగింది. దీనిలో భాగంగానే గతంలో ఊర్లో ఉన్న భక్తులు మల్లన్న దేవుడికి దర్శించుకోవడానికి దారి సౌకర్యం లేక భక్తులు ఇబ్బంది పడడం చూసి మల్లన్న గుడి నుండి ఊరి వరకు సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని, రాబోయే కాలంలో కూడా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి మండలంలోని గొప్ప గ్రామంగా చెప్పుకునే విధంగా తీర్చిదిద్దుతానని గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని గ్రామ సర్పంచ్ ధారవేణి సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధారవేణి సాయికుమార్ ,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిల్ కార్యాలయాల్లో వసూళ్ల రాజ్యం..?

- అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న చైన్ మేన్ లు
- అక్రమ నిర్మాణాల పేరుతో అసిస్టెంట్లు –చైన్‌మెన్ల ఓపెన్ దందా..?
- బేరం కుదిరితే సరే- లేకుంటే నోటీసుల పేరుతో బయపెట్టిస్తున్నవైనం
- విజిలెన్స్,జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు నిఘా పెట్టాలంటున్న ప్రజలు




**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 23(డిడి 9వార్త)** రాజేంద్రనగర్, అత్తాపూర్,సర్కిల్ కార్యాలయాల చుట్టూ ఇప్పుడు తీవ్ర ఆరోపణల తుఫాను వీచుతోంది.అక్రమ నిర్మాణాలపై చర్యల పేరుతో ముగ్గురు చైన్‌మెన్లు వారికి అసిస్టెంట్ లను నియమించుకుని అడ్డగోలు వసూళ్లకు తెరలేపి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని బహిరంగ ఆరోపణలు ఉన్నాయి."చట్టం ఒకటేకానీ రేటు వేరు"అనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.సర్కిల్ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది, స్థానికుల ఆరోపణల ప్రకారం.మొదటగా అసిస్టెంట్లు ఫీల్డ్ తిరిగి అక్రమ నిర్మాణాలను గుర్తిస్తారు. తరువాత, అసిస్టెంట్లు కలిసి ముగ్గురు చైన్‌మెన్లు అక్రమ నిర్మాణాల వద్దకు వెళ్లి మొదట బేరమాడుతారు,బేరం కుదరకపోతే నోటీసులతో భయపెట్టి,తర్వాత 'సర్దుబాటు' చర్చలు మొదలుపెడుతున్నారట.కూల్చివేత హెచ్చరికలు,సీజ్ నోటీసులు,అల్ సెట్,కానీ చివరికి టేబుల్ కింద డీల్ కుదిరితే ఫైల్ సైలెంట్‌గా మూసేస్తున్నారనే ఘాటు విమర్శలు వినిపిస్తున్నాయి. "డబ్బు ఉంటే అక్రమం కూడా సక్రమమేనా.?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.చట్టాన్ని అమలు చేయాల్సిన వాళ్లే చట్టాన్నివ్యాపారంగా మార్చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.స్వాతహాగా తమకు అసిస్టెంట్ లను నియమించుకుని ఒక్కరికి నేలకు రూ.15 వేల నుంచి 20 వేల వరకు జీతం చెల్లిస్తున్నాడు ఒక చైన్ మేన్.మరొకరేమో వసూళ్లను బట్టి కమిషన్ ఇస్తున్నాడు. ఇంకో చైన్ మేన్ సొంతగా ఫీల్డ్ తిరుగుతూ తనకు ఎంత అవకాశం ఉంటే అంత వసూళ్లు చేసుకుంటున్నాడు.ఇలా తమ అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో అక్రమార్జనకు పాల్పడుతూ ప్రభుత్వ ఆధాయానికి భారీగా గండికొడుతూ తమ ఖజానా నింపుకుంటున్నారని బహిరంగ ఆరోపణలు వెల్లువేత్తుతున్నాయి.ఇప్పటికైనా విజిలెన్స్, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు కళ్లుతెరిచి,ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలంటూ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# వాజేడు నాగారం పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ సమావేశం

**వాజేడు, ఫిబ్రవరి 23 (డీడీ9 వార్త):•** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారం నందు సోమవారం ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని మండల విద్యాశాఖాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు సంయుక్తంగా ప్రారంభించారు. సమావేశంలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్), ఫౌండేషన్ లిటరసీ స్టడీ అంశాలపై ఉపాధ్యాయులు విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా రెండవ, మూడవ తరగతుల విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత, చదవడం, రాయడం, గణిత సంఖ్యాజ్ఞానం పెంపొందించే విధానాలపై ఆలోచనలు పంచుకున్నారు. జిల్లా విద్యాశాఖ అకాడమిక్ క్వాలిటీ కోఆర్డినేటర్-1 బి. శ్యామ్ సుందర్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్-4 గుళ్లపెల్లి సాంబయ్య, ఉల్లాస్ కోఆర్డినేటర్ పీర్ల కృష్ణబాబులు సమావేశాన్ని పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు ఆంగ్ల భాషలో సరైన ఉచ్చారణ, రాత నైపుణ్యాలు అలవర్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండల ఉపాధ్యాయుల హాజరు శాతం, పని తీరు ఉత్తమ స్థాయిలో ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ బోదెబోయిన జయేందర్, సయ్యద్ అలీముద్దీన్ ఖాద్రి, సీఆర్పీ వెంకటేశ్వర్లు మరియు మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రిక ను అందజేసిన దేవాలయ కమిటీ..

**మణుగూరు. ఫిబ్రవరి 23 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని సుందరయ్య నగర్ లో గల శ్రీకృష్ణ మందిరం ట్రస్ట్ మరియు కామదేను గోశాల వారి ఆధ్వర్యంలో నిర్మించ బోవు దశావతార శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రికను సోమవారం నాడు సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ కు శ్రీకృష్ణ మందిరం దేవాలయం కమిటీ సభ్యులు సందుపట్ల ఇంద్ర రెడ్డి గారు అందజేశారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్ల వెంకటేశ్వర్లు, బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ, మిరియాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

**గుండాల ఫిబ్రవరి 23 ( డి డి 9 వార్త)**

గుండాల మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని 54 మంది లబ్ధిదారులకు రూ. 54,06,264 విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులు, అలాగే 3 రు లబ్ధిదారులకు రూ. 1,20,000 విలువైన సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో ఎస్.కె కాసిం, ఎంపీడీవో బాలరాజు దామరతోగు సర్పంచ్ కల్తీ కృష్ణారావు పదుగోనిగూడెం సర్పంచ్ ఈసం సంజీవరావు సాయనపల్లి సర్పంచ్ కల్తీ కృష్ణవేణి శంబునిగూడెం సర్పంచ్ ఈసం సుమలత శెట్టుపల్లి సర్పంచ్ పీఎస్ఆర్‌పివిఆర్ యువసేన కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎస్.కె ఖదీర్ ఏఎంసి డైరెక్టర్ ఊకే బుచ్చయ్య మండల సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య మండల నాయకులు వాంకుడోత్ బీకోజీ, ఎస్.కె అబ్దుల్ నభి మాజీ ఎంపీపీ చాట్ల పద్మ ముత్తాపురం మాజీ ఉప సర్పంచ్ మోకాళ్ళ శంకర్ దామరతోగు మాజీ ఉప సర్పంచ్ కొమరం రమేష్ గుండాల వార్డు మెంబర్లు జాటోత్ వీరన్న, ఈసం చంద్రయ్య, సనప జానకి కాచనపల్లి వార్డు మెంబర్లు పూనెం లక్ష్మి, ఇస్లావత్ అఖిల, బూక్య బాలాజీ నాయకులు ఎస్.కె కాశీం, ఊకె బాబురావు, బోడ వెంకట్రామ్, నూనావత్ రవి, నూనావత్ నరసింహ, గుర్రం పుష్పరాజ్, గడ్డం రాజేష్, పల్లపు రాజేష్, సోషల్ మీడియా నాయకులు మండలోజు కిరణ్ గారు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహాన్ని కూడా తీసుకు వెళ్లలేని పరిస్థితి..!

- **రెవెన్యూ అధికారులపై గ్రామస్తుల ఆవేదన..**
- **అంతిమ సంస్కారాలకు దారేది మహాప్రభో..**



**ఫిబ్రవరి 23 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం వెంగళరావు పేట గ్రామంలో తీవ్ర మానవీయ సమస్య నెలకొంది. గ్రామస్తులు పూర్వకాలం నుండి శివ సంస్కారాల కోసం ఉపయోగిస్తున్న 37 ఇసుకపాయకు వెళ్లే దారి అక్రమంగా ముంచి వేయబడడంతో, మృతదేహాన్ని కూడా తీసుకెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. గ్రామస్తుల వివరాల ప్రకారం గతంలో ఇదే సమస్యపై ఫిర్యాదులు చేయగా మండల సర్వేయర్ ద్వారా సర్వే నిర్వహించి దారి కబ్జా చేసిన వ్యక్తికి నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ, మళ్లీ అదే వ్యక్తి అక్రమంగా దారిని ఆక్రమించాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దారి ముందు భాగంలో సుమారు 20 మీటర్ల దూరంలో లోయ ఉండడంతో, వర్షాకాలంలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. కనీసం కూలీలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది అని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.

**గ్రామస్తుల ప్రధాన డిమాండ్లు..**

దహన సంస్కారాల కోసం తక్షణమే దారి కల్పించాలి. లోయ వద్ద కాజవే నిర్మించాలి. ధన సంస్కారాల కోసం కనీసం ఎకరం స్థలం కేటాయించాలి. ఈ సమస్య రాజకీయాలకు అతీతం అని మానవత్వానికి సంబంధించిన అంశమని కావున వెంకటాపురం మండల రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# దేవాదుల అభివృద్ధికి ముఖ్యమంత్రి వరాలు!!

- **సీఎం,ను ,,మంత్రి సీతక్క ను విమర్శించేస్తాయి బడే నాగజ్యోతికి లేదు,,,**
- **ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.,,**
- **ప్రజాప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక BRS పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు,,,**
- **మేడారం జాతర ట్రస్ట్ బోర్డు చైర్ పర్సన్ ఇర్పసుకన్య-సునీల్ దొర.,ద్వజం,,**

**ఏటూరునాగారంక్రైం డిడి9 వార్త ఫిబ్రవరి 23**

అంతప్రతిష్టాత్మకంగాదేవాదుల అభివృద్ధికి చేయుతనిస్తున్నారు ప్రభుత్వాన్ని విమర్శించితె గుణపాఠం తప్పని హెచ్చరించారు,,తాడ్వాయి మండల కేంద్రంలో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు , అనంతరం వారు మాట్లాడుతూ మేడారంను మరింత అభివృధి చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందన్నారు ములుగు నియోజకవర్గ BRS పార్టీ ఇంచార్జ్ బడే నాగజ్యోతి మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు కమీషన్ల కొరకు కక్కుర్తి పడేది బిఆర్ఎస్ పార్టీ నాయకు లన్నారు కెసిఆర్ పాలనలో ప్రజలు విసిగిపోయి పక్కకు పెడితే ఫాం హౌస్ లో పడుకుంటున్నారు బిఆర్ ఎస్ హాయంలో తాడ్వాయి మండలాన్ని దత్తత తీసుకున్న ఎర్రబెల్లి దయాకర్ పుట్టెడు మట్టి పోసిన దాకలాలు లేవన్నారు బడే నాగజ్యోతి జెడ్పీ వైస్ చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు మండలాన్ని ఏం అభివృధి చేశారో ప్రజలకు వివరించాలన్నారు రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా కూడ కాంగ్రెస్ పార్టీ కే ప్రజలు పట్టం కడుతున్నారు , గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో BRS పార్టీ కి బుద్ధి చెప్పిన ఇంకా అసత్య ప్రచారం చేయడం హేయమైన చర్యన్నారు మంత్రి సీతక్క ములుగు జిల్లా ను అభివృధీ చేస్తుంటే జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారం చేస్తూ పూట గడుపుతున్న బడే నాగజ్యోతి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి దేవాదుల ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు జూన్ 2 లోపు భూసేకరణ పూర్తి చేసేందుకు 600 కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి వర్యులు శ్రీ అనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని BRS పార్టీ నాయ



కులకు నిద్ర పట్టడం లేక మతి భ్రమించి చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. రామప్ప చెరువు నుంచి జంపన్నవాగు కు నీటిని అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఒక ప్రకటన లో తెలియజేశారు.. సమ్మక్క బ్యారేజ్ ద్వారా పరిసర ప్రాంతాల ప్రజలకు , రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు చేయడం సరైంది కాదు ఖబడ్దార్ నాగజ్యోతన్నారు.

## త్వరిత చర్యలతో శాశ్వత పరిష్కారం

## – ఆరో వార్డు ప్రజల ప్రశంసలు అందుకున్న కౌన్సిలర్

- **ప్రజా సమస్యలపై వెంటనే స్పందన – ఆరో వార్డులో విద్యుత్ సమస్యలు పరిష్కారం**
- **మౌలిక వసతులే లక్ష్యం – హేమ దేవేందర్ ముదిరాజ్ చొరవతో విద్యుత్ సమస్య పరిష్కారం**



**కొత్తూరు 23 ఫిబ్రవరి (డిడి 9 వార్తా ప్రతి-నిధి)**

కొత్తూరు ఆరో వార్డులో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ ప్రత్యేక కృషి. కొత్తూరు సోమవారం కొత్తూరు మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు భవాని నగర్ కాలనీలో గత కొంతకాలంగా విద్యుత్ వైర్ల సమస్య లో వోల్టేజ్ సమస్యలు తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్కువ వోల్టేజ్ కారణంగా గృహోపకరణాలు దెబ్బతినడం, రాత్రి సమయంలో చీకటి సమస్యలు తలెత్తడం వంటి సమస్యలు నెలకొన్నాయి. ఈ విషయాన్ని గమనించిన వార్డు కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ వెంటనే స్పందించి, స్థానిక ఎమ్మెల్యే ఆదేశానుసారం విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చర్యలు చేపట్టారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను, వైర్లను మార్పించడం, లో వోల్టేజ్ సమస్యను నివారించే విధంగా సాంకేతిక మార్పులు చేయించడం ద్వారా కాలనీలో విద్యుత్ సరఫరా సక్రమంగా కొనసాగేందుకు ఏర్పాట్లు చేశారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించడం నా బాధ్యత. ఆరో వార్డు ప్రజలు విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని తెలిసిన వెంటనే చర్యలు ప్రారంభించాం. ఎమ్మెల్యే గారి మార్గదర్శకత్వంలో విద్యుత్ శాఖ సహకారంతో శాశ్వత పరిష్కారం సాధించాం. ఇకపై ఇటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతుంది. ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం అని తెలిపారు. కాలనీవాసులు సమస్య పరిష్కారానికి కృషి చేసిన కౌన్సిలర్ హేమ దేవేందర్ ముదిరాజ్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలుపుతూ, త్వరితగతిన స్పందించి శాశ్వత పరిష్కారం కల్పించినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఏఈ రమేష్ గౌడ్, లైన్మెన్ కోస్గి రాజు, విద్యుత్ శాఖ సిబ్బంది కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# బిందెడునీళ్ల కోసం.. బండెడు కష్టం..!!

- వేసవికాలం రాకముందే గొంతు ఎండుతున్న ముత్తారం..
- ఓట్లకోసం వస్తారు.. పాట్లు పడుతుంటే పట్టించుకోరు.
- మాకు కూలికి వెళ్తేనే కుండ కాలుతుంది..
- ఎవరికి పట్టని నీళ్ల కష్టాలు..

**ఫిబ్రవరి 23 డిడి 9 వార్త వెంకటాపురం.**

బిందెడు నీళ్ల కోసం బండెడు కష్టం పడుతున్నట్టుగా ఉందని మారుమూల గ్రామంలో ఉన్న గిరిజనులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక పంచాయతీ ముత్తారం గ్రామం ప్రజలు తాగునీటి కోసం కష్టాలు పడుతున్నామని, గ్రామంలో ఆర్. డబ్ల్యు. ఎస్, మిషన్ భగీరథ రెండు శాఖల ద్వారా తాగునీరు సరఫరా అయ్యేదని, గత కొద్ది రోజులుగా ఈ శాఖలకు సంబంధించిన తాగునీరు గ్రామంలో రావడంలేదని.. దీంతో తాగినీటికి ఇబ్బంది పడిన గ్రామస్తులు ఊరి చివర మైలు దూరంలో ఉన్న ఊట బావిలో తాగునీరు తెచ్చుకుంటున్నామని తెలిపారు. గుక్కెడు తాగునీటి కోసం ఆడ,మగ కలిసి ఊరి చివర ఉన్న ఊట బావి దగ్గరికి వెళుతున్నామని.. దీని నుంచి నీరు సేకరించే సరికి చాలా సమయం వృధా అవుతుందని దీనివల్ల వ్యవసాయ పనులు చేసుకోలేక పోతున్నామని, కూలికి వెళ్లాల్సిన సమయం దాటిపోతుందని, మాకు కూలికి వెళ్తేనే కుండ కాల్తుందని.. కాబట్టి అధికారులు, నాయకులు తక్షణమే స్పందించి గ్రామానికి తాగునీటి కష్టాలు తీర్చాలని ముత్తారం గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# మహాదేవపూర్ లో చోరీ

**మహాదేవపూర్ ఫిబ్రవరి 23 ( డిడి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రం లోని పోత సమ్మయ్య అనే రైతు ఇంట్లో సోమవారం ఉదయం చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం రైతు వ్యవసాయ పనుల నిమిత్తం చేను వద్దకు వెళ్లి, మధ్యాహ్నం ఇంటికి రాగ తలుపులు తీసి ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వగా స్థానిక సిఐ వాంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని, క్లూస్ టీం తో పాటు స్నిప్పర్ డాగ్ సహాయంతో పూర్తి వివరాలు సేకరించారు. సుమారుగా 30 తులాల వరకు బంగారం తో పాటు లక్ష రూపాయల నగదు చోరికి గురైనట్టు సమాచారం. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ తెలిపారు.



# ఎల్లంము గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ




**జనగామ ఫిబ్రవరి 23 (డిడి 9 వార్త )**

శివాజీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు

జనగామ జిల్లలోని ఎల్లంల గ్రామలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ముఖ్య అతిథులు అఖిల భారత సాంస్కృతిక సామరస కన్వీనర్ అప్పలప్రసాద్ విగ్రహాన్ని* ఆవిష్కరించి* , పుష్పమాలలు సమర్పించారు అనంతరం దీపప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యాన్ని గుర్తుచేశారు. యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.

జై శివాజీ నినాదాలతో ప్రాంగణం మర్మోగింది

ఇ కార్యక్రమంలో సర్పంచ్ దేవునూరి సతీష్ ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి వార్డ్ వార్డు సభ్యులు మరియు మున్సిపలు చైర్పర్సన్ భూష పర్వతాలు,CI సత్యనారాయణ రెడ్డి మరియు SI, KVLN రెడ్డి

గాడి పెల్లి ధర్మారెడ్డి , జనగామ వీరేందర్ రెడ్డి, జనగామ ఉమాపతి రెడ్డి

మహేష్ మడిపల్లి నరేష్, శ్రీకాంత్, రమేష్, మదన్,కృష్ణారెడ్డి,మధు, తదితరులు పాల్గొన్నారు



# సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి ఫిబ్రవరి 23(డిడి 9 వార్త)**

పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుబ్బా తండా (SP) గ్రామానికి చెందిన భూక్య వెన్నలాకు స్వయం ఉపాధి పథకాల ద్వారా అందించిన సంచార చేపల విక్రయ వాహనాన్ని ఘనంగా ప్రారంభించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి గారు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకాలు గ్రామీణ మహిళలకు ఆర్థికంగా బలాన్ని అందిస్తున్నాయని అన్నారు మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలను అభివృద్ధి పథంలో నడిపించగలరని వారు పేర్కొన్నారు గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి పథకాలను ఉపయోగించుకొని కుటుంబాలను తమ జీవన విధానాలను మెరుగుపరుచుకోవాలని అని పేర్కొన్నారు ఇటువంటి పథకాలను ప్రభుత్వం తమ కోసమే అమలు చేస్తుందని గుర్తు చేశారు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువత మరియు మహిళలకు ఇలాంటి ఉపాధి అవకాశాలు అందించడం ఎంతో ఆనందదాయకమని, ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. భూక్య వెన్నలాకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె వ్యాపారం అభివృద్ధి చెందాలని నాయకులు ఆకాంక్షించారు..

# కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని వై జంక్షన్ వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి చేయి విరిగిన నిర్లక్ష్యం..

**కొత్తూరు 23 ఫిబ్రవరి ప్రజా ప్రతినిధి**

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం దెబ్బతిన్న స్థితిలో కనిపిస్తోంది. విగ్రహం చేయి విరిగిపోయి చాలా రోజులుగా అలాగే ఉండగా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికుల్లో ఆగ్రహానికి కారణమైంది.

రాష్ట్ర గౌరవానికి ప్రతీకగా నిలిచే ఈ విగ్రహం పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించడం సరైంది కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రోజూ వందలాది మంది రాకపోకలు సాగించే ముఖ్య కూడలిలో ఇలాంటి పరిస్థితి ఉండటం బాధాకరమని వారు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు సంబంధిత మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి విగ్రహాన్ని మరమ్మతు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

